కొప్పుల విజయమాధవికి సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు : ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మిర్చి యార్డు డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన వైసీపీ మహిళా నాయకురాలు కొప్పుల విజయమాధవిని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గనిక ఝాన్సీ, వైసీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు అరవ తిమ్మరాజు, తాడేపల్లి విజయకృష్ణ శర్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేశం మాల బాబు, గుంటూరు జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సింగ్ నరసింహరావు, గుంటూరు జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు మాదాసు కిరణ్, అన్నదాన సత్రం డైరెక్టర్ కె.దుర్గాదేవి, మాదాసు భాగ్యరావు, మట్టిగుంట ప్రసన్నకుమార్, కటారి మోహన్, అరవ శివ, జొన్నలగడ్డ రత్నకుమార్, రాయపాటి శిరీష తదితరులు పాల్గొన్నారు.

వల్లభాపురంలో వైఎస్సార్ కుటుంబ వైద్యం

విశాలాంధ్ర-కొల్లిపర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ కుటుంబ వైద్యవిధానాన్ని వల్లభాపురం గ్రామ అంగన్‌వాడీ సెంటర్‌లో మండల వైద్యాధికారి డాక్టర్ చిక్కాల లక్ష్మిసుధ గర్భిణీలు, రోగులను పరీక్షించి రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. గర్భిణీలు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఆరోగ్య శిబిరానికి రాలేనివారికి ఇంటి వద్దకు వెళ్లి పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ బొమ్మ కోటిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ సరళ, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి కూరపాటి శ్యామ్ జ్యోతి, అంగన్‌వాడీ, ఆషా కార్యకర్త కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వెంకట రామ్మోహన్ రావు బాధ్యతలు

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బిలుగుది వెంకట రామ్మోహన్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, రాష్ట్ర రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు ఆయన్ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కనకారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెల్లి, మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు, వైసీపీ తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, కృష్ణా-గుంటూరు జిల్లాల వికలాంగుల రీజనల్ కో-ఆర్డినేటర్ దొండపాటి మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ప్రజ్ఞ విద్యార్థినిలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ మెడిటెక్నో పాఠశాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా విద్యార్థినిలు వరలక్ష్మి అమ్మవారి పూజాక్రతులు ముగించుకొని సంప్రదాయ వస్త్రధారణలో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్ మాట్లాడుతూ సనాతన భారతీయ ఆధ్యాత్మిక, సంప్రదాయ, సాంస్కృతిక వ్యవస్థల్లో పండుగలకు ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. ప్రతి పండుగ పరమార్థం శాస్త్రీయతతో కూడి ఉండటాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు విద్యార్థినిలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేపు చేబ్రోలులో 'ఉచిత వైద్య శిబిరం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ గుంటూరు వారి ప్రముఖ వైద్య నిపుణుల సహకారంతో చేబ్రోలు మండల ఎరువులు, పురుగు మందులు, విత్తన డీలర్ల సంఘం సౌజన్యంతో ఈ నెల 27న ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు చేబ్రోలులోని శ్రీ సూర్యదేవర నర్సయ్య ప్రభుత్వ ఉన్న పాఠశాలలో 'ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని గుంటూరు జిల్లా ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీపీ, బీఎంఐ, షుగర్, ఈసీజీ పరీక్షలు, అవసరమైన మేరకు ఉచితంగా మందులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. అలర్జీ, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ బాలభాస్కర్, మెదడు, నరాల శస్త్ర చికిత్సల నిపుణులు డాక్టర్ అరుణ్‌కుమార్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ సందీప్, స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఖైరున్నీసా, ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ శివబాలన్‌లు వైద్య సేవలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని చేబ్రోలు, చుండూరు మండల గ్రామ రైతు సోదరులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వజ్రాల వెంకట నాగిరెడ్డి కోరారు.

శ్మశాన వాటిక సందర్శించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో ఎస్సీ స్మశాన వాటికను తెనాలి ఆర్డీఓ గీతాంజలి శర్మ సందర్శించారు. చింతలపూడి గ్రామ స్మశాన వాటికను చుట్టుపక్కల రైతులు ఆక్రమించుకొని పంటలు పండిస్తున్నారని అర్జీ రూపంలో తెలియపరచగా శుక్రవారం దుగ్గిరాల తహశీల్దార్ కె.మల్లేశ్వరి ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెనాలి తాహశీల్దార్ రవిబాబు కొలకలూరు వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ ఆటో స్టాండ్ వద్ద, పొదిలి ప్రసాద్ బ్లాక్ వద్ద, రైల్వేస్టేషన్ రోడ్డు అంబులెన్స్ స్టాండ్ వద్ద బస్సు యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కోట మాల్యాద్రి తదితరులు

బస్సు యాత్ర జయప్రదం చేయాలి : మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ ఆధ్వ ర్యంలో రాష్ట్రాన్ని రక్షించండి... దేశాన్ని కాపాడండి... అనే నినాదంతో చేపట్టిన బస్సు యాత్ర ఈ నెల 27వ తేదిన గుంటూరు నగరానికి చేరుకుంటుందని, ఈ సందర్భంగా విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి పిలుపు నిచ్చారు. ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, అంబులెన్స్ యూనియన్ల ఆధ్వర్యంలో బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ఆటో స్టాండ్, జీజీహెచ్ పొదిలి ప్రసాద్ బ్లాక్ వద్ద, రైల్వే స్టేషన్ రోడ్‌లోని అంబులెన్స్ స్టాండ్ వద్ద గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, వక్తలుగా రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మంగా శ్రీనివాసరావు, రాంప్రసాద్‌లు మాట్లాడుతూ బహిరంగ సభలో నగరంలోని ఆటో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాలలో దూపాటి వెంకటరత్నం, సురేష్, శేషం బాబు, లలిత కుమారి, రసూల్, మస్తాన్, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు రాయితీలపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా పరిశ్రమలకు అందిస్తున్న రాయితీలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి పరిశ్రమలు, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అజెండాకు సంబంధించి అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసిన పారిశ్రామిక వేత్తలు ప్రోత్సాహకాల కోసం అందించిన దరఖాస్తులను డీఐఈపీసీలోని సభ్యులందరూ పూర్తి స్థాయిలో పరిశీలించి సిఫార్సు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం అందించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశిత సమయంలో పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సింగల్ డెస్క్ పోర్టల్‌లో వున్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహకాలకు సంబంధించి 59 క్లైయిమ్స్‌కు రూ.7,18,83,225లు మంజూరు చేస్తూ సమావేశంలో కలెక్టర్ ఆమోదించారు. ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ లక్ష్మీ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ విజయరత్నం, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వి.గోపికృష్ణ, ఉప రవాణా కమిషనర్ కరీమ్, ఎల్‌డీయం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తెనాలి : శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై 37వ వార్డులో సమీక్ష సమావేశం జరి గింది. శాసనసభ్యులు అన్నాబత్తుని శివకు మార్ సారథ్యంలో ఈ కార్యక్రమం పూర్తి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరిగి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను, సమస్యలను తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించి ప్రజల మన్నన పొందినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆదేశిం చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఖలేదా నసీం, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నేటి సీపీఐ బహిరంగ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దుగ్గిరాల: ఈనెల 26న మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన దుగ్గిరాలలో శుక్రవారం లూథరన్ చర్చి ఆవరణలో సీపీఐ నాయకులు వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో విశాఖపట్నం నుంచి తిరుపతి వరకు నిర్వహిస్తున్న బస్సు యాత్రను భాగంగా ఈ పోస్టర్స్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు యార్లగడ్డ శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

రూ.200 కోట్ల స్కాలర్‌షిప్‌లను ప్రకటించిన ఫిజిక్స్ వాలా

గుంటూరు: దేశంలో అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రముఖ యునికార్న్ ఎడ్-టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా, తన ఫిజిక్స్ వాలా నేషనల్ స్కాలర్‌షిప్ కమ్ అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహిస్తుండగా, 6 నుంచి 12వ తరగతి విద్యార్థులు, డ్రాపర్లకు, అలాగే జేఈఈ లేదా నీట్ కు సిద్ధం కావాలని కోరుకునే విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కావచ్చు. ఈ ఏడాది పీడబ్ల్యుఎన్ఎస్ఏటి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫిజిక్స్ వాలా రూ.200 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లను అందించనుంది.

రైతులకు సాధికారతనిస్తోన్న బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్

గుంటూరు: భారతదేశంలో సుప్రసిద్ధ అగ్రోకెమికల్స్ కంపెనీ అయిన బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ ఇటీవల మిర్చి నర్సరీలపై రైతు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. చీరాల మండలం మార్టూరులో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ సమాజం నుండి చక్కటి ఆదరణ లభించింది. 300 మందికి పైగా ఔత్సాహిక రైతులు హాజరైన ఈ కార్యక్రమం మిరప సాగులో అత్యాధునిక సాంకేతికతలు, ఆవిష్కరణలతో వారికి అవగాహన కల్పించడం, సాధికారత కల్పించడం కోసం రూపొందించబడింది. దిగుబడిని పెంచడం, సుస్థిరతను ప్రోత్సహించడం, శ్రేయస్సును పెంపొందించడంలో తమ. స్థిరమైన అంకితభావం, ఆధునిక సాంకేతికతలను స్వీకరించటం, అత్యాధునిక ఉత్పత్తులు విడుదల చేయటం ద్వారా ఉదహరించబడుతుందని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురదేవర బాల వెంకట రామ ప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశాన్ని బెస్ట్ ఆగ్రోలైఫ్ మార్కెటింగ్ మేనేజర్ మంధేష్ నిర్వహించారు.

దృఢ సంకల్పంతో ముందుకు సాగిన భవ్య

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టుదల, దృఢ సంకల్పం ఉంటే అసాధ్యం అనేది లేదని నిరూపించారు పొన్నూరుకి చెందిన వట్టికూటి భవ్య. దృఢ సంకల్పంతో, లక్ష్యం దిశగా అడుగులు వేస్తే ఆ శ్రమ ఎపుడూ వృథా కాదనేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియామకం పొందిన వట్టికూటి భవ్య జీవితమే ఉదాహరణ. ఆరు పర్యాయాలు సివిల్ సర్వీసెస్‌కు ప్రయత్నించి రెండు సార్లు ఇంటర్వ్యూ వరకు వెళ్లి విఫలమైనా నిరాశ చెందకుండా ప్రయత్నించడం వలనే ఏపీపీఎస్సీ గ్రూప్-1లో ఎంపికై ప్రకాశం జిల్లా కురిచేడు మండల ఎంపీడీఓగా ఉద్యోగం సాధించింది భవ్య. అయినా జాతీయ స్థాయి సర్వీసెస్ కోసం ఎంపీడీఓగా ఉద్యోగంలో కొనసాగుతూనే పట్టుదల దృఢ సంకల్పం లక్ష్యసాధనకు చిత్తశుద్ధితో ప్రయత్నించడంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియామకం పొందారు భవ్య. ఈ సందర్భంగా భవ్య మాట్లాడుతూ ఆరేళ్ల నిరంతర కృషి వృథా కాలేదని, ఆమె ఆనందం వ్యక్తం చేశారు. పట్టణంలో సీనియర్ లాయర్‌గా కొనసాగుతున్న లీలా ప్రసాద్ పెద్ద కుమార్తె కావడంతో భవ్యను పలువురు అభినందనలతో ముంచెత్తారు.

బస్సుయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అని నినదిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మంగళగిరి వేములపల్లి శ్రీకృష్ణ భవన్లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ ప్రచార జాతా - బస్సుయాత్ర 26వ తేదీ సాయంత్రం 5గంటలకు మంగళగిరి చేరుకుంటుందని, తదుపరి అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగే బహిరంగ సభలో సీపీఐ నాయకులు కార్యకర్తలు, రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో ఎమ్మెల్యే, కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి తూర్పు నియోజకవర్గంలోని ప్రధాన అవుట్ ఫాల్ డ్రెన్ రైల్వే క్రాసింగ్ పాయింట్ అయిన రాజీవ్ గాంధీ నగర్ మొండిగేటు, పాత గుంటూరు మెయిన్ రోడ్‌లోని డ్రెన్ కల్వర్ట్, సుద్దపల్లి డొంకరోడ్, పొన్నూరు రోడ్, చంద్రబాబు నాయుడు కాలనీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ నగర సమగ్రాభివృద్ధికి కమిషనర్‌తో కలసి సమిష్టి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రధానమైన సమస్య మొండి గేటు ప్రధాన అవుట్ ఫాల్ డ్రెన్ రైల్వే క్రాసింగ్ లైన్‌పై రైల్వే అధికారులతో త్వరలోనే ప్రత్యేక సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా, కార్పొరేటర్లు, రామనబోయిన అజయ్ యాదవ్, అభిద్, మహమూద్, మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు యర్రి సాయి, తోట ఆంజనేయులు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎం.వి.ఎస్.కపర్ది శతజయంతి స్మారక ఉపన్యాసం

విశాలాంధ్ర-తెనాలి : ప్రముఖ వామపక్ష ప్రజానాయకుడు ఎం.వి.ఎస్.కపర్ది శతజయంతి సందర్భంగా స్మారక ఉపన్యాసం తెనాలి, కొత్తపేట శ్రీరామకృష్ణ కవి కళాక్షేత్రంలో నేడు (26వ తేదీన) సాయంత్రం 6.00 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మనుషులే చరిత్ర నిర్మాతలు అని తన జీవితాంతం పేదప్రజల కోసం, సమాజం కోసం నిరంతర కృషి చేసిన నాయకుడు కపర్ది సభ జరుగుతుంది. సభకు తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షత వహిస్తారు. ప్రధాన అతిథి సజ్జల రామకృష్ణారెడ్డి, గౌరవ అతిథి డి.వి.వి.యస్.వర్మ, ఆత్మీయ అతిథి తల్లావజ్జుల శివాజీ, వక్త కొప్పర్తి వెంకటరమూర్తిలు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా బంధుమిత్రులతో కపర్ది అరుదైన ఫోటోల ప్రదర్శన జరుగుతుందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా నిర్వాహకులు కోరారు.

రేపు గౌతమ్ గ్రాండ్‌లో ఫ్యాషన్ షో

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు గుమ్మడి ఈవెంట్ ఆధ్వర్యంలో గౌతమ్‌గ్రాండ్‌లో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. చీఫ్‌గెస్ట్‌గా పల్సర్‌బైక్ జాక్సి మిసెస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ తులసి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ ఫ్యాషన్ షోలో మూడు కాటగిరీలు ఉంటాయని అందరూ పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా నిర్వాహకులు కోరారు.

బీపీ మండల్ జయంతి

విశాలాంధ్ర-మంగళగిరి : బీసీల రిజర్వేషన్ల హక్కుల సాధనకై తన జీవితాంతం పోరాడిన అభ్యుదయ వాది బీపీ మండల్ జయంతి కార్యక్రమం మంగళగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం కృషి చేసిన బీపీ మండల్‌కి బీసీలు అందరూ జీవితాంతం రుణపడి ఉండాలనిన్నారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్, పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు : బీపీ మండల్ జయంతి సందర్భంగా గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో ఉన్న బీపీ మండల్ విగ్రహానికి పీసీసీ అధికార ప్రతినిధి, ఇండియన్ సాలిడారిటీ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ కుమార్ నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్మలమడుగు చంద్రమౌళి, దళిత క్రిస్టియన్ ఫోరమ్ నాయకులు దేవరపల్లి బాలస్వామి పాల్గొన్నారు.

విశాలాంధ్ర

గుంటూరు జిల్లా

నేటి నుంచి జిల్లాలో బస్సు యాత్ర

జయప్రదానికి జంగాల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రాన్ని రక్షించండి... దేశాన్ని కాపాడండి... అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదిన విశాఖపట్నంలో ప్రారంభమైన బస్సు యాత్ర ఈ నెల 26వ తేది నుంచి రెండు రోజుల పాటు గుంటూరు జిల్లాలో పర్యటించనుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం వీడియో సందేశాన్ని విడుదల చేశారు. బస్సు యాత్ర సందర్భంగా 26న ఉదయం 11 గంటలకు తుళ్ళూరులో అమరావతి రైతులతో ముఖాముఖి, సాయంత్రం 6 గంటలకు మంగళగిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా 27న గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆయా కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణతో పాటు రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. రెండు రోజులు పాటు జరిగే ఈ సభలలో జిల్లాలోని సీపీఐ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, మేధావులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

27న కవిమిత్రుల సంగమం-కవి సమ్మేళనం

విశాలాంధ్ర-గుంటూరు : నవ్యాంధ్ర రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ, బాపు-రమణ-బాలు కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో 'కవిమిత్రుల సంగమం-కవి సమ్మేళనం' కార్యక్రమం ఈ నెల 27న ఉదయం 10 గంటలకు స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో జరుగుతుందని సయ్యద్ జానీ బాషా, బండికల్లు జమదగ్ని ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్ఆర్‌వీ సత్యనారాయణమూర్తి రచన 'మా పెనుగొండ కథలు' పుస్తకాన్ని సుప్రసిద్ధ కథా రచయిత పెనుమాక నాగేశ్వరరావు సమీక్షిస్తారని, ప్రొఫెసర్ సీహెచ్ సుశీలమ్మ సభాధ్యక్షత వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామరాజు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, ప్రత్యేక అతిథిగా బుద్ధభూమి వర్కింగ్ ఎడిటర్ గోలి సీతారామయ్య హాజరవుతారన్నారు. బి.జనార్ధనరెడ్డి నిర్వహణలో తెలుగుభాష, 77 ఏళ్ళ స్వాతంత్ర్యం అనే అంశాలపై కవి సమ్మేళనం జరుగుతుందని, ఈ రెండు అంశాలపై కవులు తమ కవితల్ని చదవవచ్చని అన్నారు.

విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లా అండ్ మేనే జ్‌మెంట్ విభాగంలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన ధూళిపాళ్ల విజయకృష్ణకు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఏ స్టడీ ఆన్ కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్ ఇన్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు ఏపీఎస్‌సీ హెచ్ఈ వైస్ చైర్మన్, ఆంధ్రా యూనివర్సిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలోని డాక్టర్ కట్టా రామ మోహన్‌రావు గైడ్‌గా వ్యవహరించారన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన ధూళిపాళ్ల విజయకృష్ణను డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

భారత సంస్కృతి సంప్రదాయాలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచంలోనే ఆదర్శనీయమైనవని జైన్ హైస్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్ను అన్నారు. శుక్రవారం స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సంప్రదాయ దుస్తులతో తెలుగుతనం ఉట్టిపడేలా పావడాలు పరికిణీలు ధరించి విద్యార్థినిలు సందడి చేశారు. ఈ సందర్భంగా మున్ను మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్ననాటి నుండే తమ పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. తమ జైన్ హైస్కూల్ నందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

UNIVERSAL
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
NAAC B++ Grade, GUNTUR- 522438
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUK, Kakinada)
(Phone Nos: 0863-2291111, Email: ucetguntur@gmail.com
Website: www.ucet.edu.in, College Code : UNIV

Admission into Ist B.Tech for 2023-2024 for Category 'B' Seats (NON-NRI and Unfilled NRI Quota Seats)

Applications are invited from eligible candidates online and offline from **26-08-2023**, for admissions into **I Year B.Tech under Category "B" (Non-NRI and unfilled NRI quota seats)** as per G.O.s issued by the A.P. Government from time to time in respect of admissions in private un-aided non-minority professional Institutions. Admission shall be made as per the G.O issued by AP. Government and as per the guidelines issued by **APSCHE.**

1Year B.Tech Course	CIVIL	MECH	CSE (DS)	ECE	CSE	AI & ML
Sanctioned Intake	30	30	30	120	120	60
Category-'B' seats	9	9	9	36	36	18

Registration Fee for Candidates: APEAPCET/JEE-2023 Qualified : **Rs. 1000/-** APEAPCET/JEE-2023 Not Appeared/Not Qualified : **1200/-**
Last date for entry application details and payment of candidate registration fee in web portal: **06-09-2023.**
Selection of candidates as per the merit order as specified in the relevant GO : **11-09-2023**
Display the selection list and uploading the selection list in the web portal :**12-09-2023**
Date: 25-08-2023 Sd/ Secretary

చిర్రావూరులో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-తాడేపల్లి: ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరులో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగింది. దోమ తెరకు మంటలు అంటుకుని ఒక గేద మృతి చెందగా, పశువుల పాక పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో 3 గేదేలకు తీవ్ర గాయాలు కాగా 2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత పాడి రైతు తంబీ వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదం గురించి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశంతో చిర్రావూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు బాధితులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందచేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, ఏ.టి అగ్రహారం, మసీదు వీధి కాపురస్తులు సయ్యద్ అహ్మద్ గారి కుమారుడు సయ్యద్ మక్బూల్ తరపున సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు గుంటూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో తన పేరున రిజిస్టర్ కాబడిన రిజిస్టర్ **దస్తావేజు నెం: 12484/ 2011 (66.66 చదరపు గజాలు)** ఎ.టి అగ్రహారం. తన ఇంటి నుండి తన స్థల దస్తావేజులు **డాక్యుమెంట్ నెంబరు 12484/ 2011** వాటిని రెండు జతలు ఫోటోస్టాట్ తీసుకొనుటకు, నా క్లయింట్ ఆటోలో వెళ్ళుతూ, తన స్నేహితుడు శ్రీను మార్గమధ్యలో కనబడగా ఆటో దిగి మాట్లాడి మరల ఆటో ఎక్కగా ప్లాస్టిక్ కవర్ యందు ఉన్న స్థల దస్తావేజులు కనిపించలేదు. నా క్లయింట్ మరియు ఆటో డ్రైవర్ చుట్టూ ప్రక్కల ఎంత వెతికిన సదరు ఒరిజినల్ స్థల దస్తావేజులు కనిపించనందున **ది:04-08-2023** న నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిఉన్నారు. కావున సదరు పై తెలిపిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల సయ్యద్ మక్బూల్ గారికి అందజేయగలరు. **(సెల్:9393 976059).** అట్లు కాక పైతెలిపిన దస్తావేజును ఉపయోగించి ఎవరైనా ఏ విధమైన అన్యాక్రాంత ములు చేసిన యెడల నా క్లయింటు తీసుకొను చట్ట పరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

కె.వి.రఘు, అడ్వకేటు,
3వలైను స్థంభాలగరువు, గుంటూరు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, లాలాపేట, పాత పోలీసు లైను, డోరు నెం.18-7-36రు కాపురస్తులు **సయ్యద్ జాని గారి భార్య సయ్యద్ నూర్జహాన్ (సెల్: 93474 88726).** గుంటూరు డి.నెం.524, 525ర్లు నందలి 240 చదరపు గజముల స్థలము నా పేరిటకు **ది.18-01-1990**న గుంటూరు జిల్లా రిజిష్ట్రారు ఆఫీసులో **విక్రయ దస్తావేజు నెం.320/1990** రుగా రిజిష్టరు కాబడినది. సదరు ఒరిజినల్ దస్తావేజును ఒక కవరులో పెట్టుకని **ది.17-08-2023**న గురజాలలోని నా బంధువుల ఇంటికి వెళ్లి, అక్కడి నుండి గురజాల ఆర్.డి.ఓ. ఆఫీసు వద్ద గల ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

వైసీపీలో అంచెలంచెలుగా ఎదిగిన మైనార్టీ నాయకులు మార్కెట్ బాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఫ్రూట్స్ మార్కెట్ నాయకుడి నుంచి వైసీపీలో అంచెలంచెలుగా ఎదిగిన మైనార్టీ నాయకుడు షేక్. బాబు (మార్కెట్ బాబు)అని గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్ పేర్కొన్నారు. శుక్రవారం పవిత్ర పుణ్యక్షేత్రమైన బాజీ బాబా దర్గాలో వైసీపీ మైనార్టీ, ట్రేడ్ యూనియన్ నాయకులు మార్కెట్ బాబు జన్మదిన వేడుకలను వక్ఫ్‌బోర్డ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టార్ మస్తాన్ మాట్లాడుతూ గుంటూరు ఫ్రూట్స్ మార్కెట్లో గత 14 సంవత్సరాలుగా మార్కెట్ యూనియన్ నాయకుడిగా ఉండి (ఫ్రూట్స్, తోపుడుబండ్ల వర్తకుల సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరించే వ్యక్తి మార్కెట్ బాబు అని అన్నారు. గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రెటరీ సమీబుల్లా బేగ్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ ఆరంభం నుంచి పార్టీలో ఉండి క్రమశిక్షణతో ప్రతి ఒక్కరిని కలుపుకోనే నాయకుడు మార్కెట్ బాబు అని అన్నారు. బోర్డు జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం దర్గా వద్ద వెయ్యి మంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వక్ఫ్‌బోర్డు కమిటీ సభ్యులు షేక్ మున్నా, సయ్యద్ సుభాని, షేక్ కరిముల్లా మార్కెట్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

KALLAM HARANADHAREDDY INSTITUTE OF TECHNOLOGY (AUTONOMOUS)
KHIT
Approved by AICTE, New Delhi. Accredited by NAAC with 'A' Grade.
NH-16, Chowdavaram, GUNTUR-522019, A.P. India. Mobile:9491073337

ADMISSION NOTIFICATION FOR
B.Tech I Year under Category- 'B' (Non-NRI) seats year 2023-24

Applications for admission into First year of the following B.Tech. courses under Category-B (Non-NRI) Seats may be obtained from the college office or downloaded from the college website and submit on or before **05-09-2023** in the college office.

Course	Approved in Take	Category - B Seats (Non-NRI)
Civil Engineering (CE)	30	9
Electrical & Electronics Engg. (EEE)	60	18
Mechanical Engineering (ME)	30	9
Electronics & Communication Engg. (ECE)	180	54
Computer Science & Engg. (CSE)	240	72
Information Technology (INF)	60	18
Computer Science & Engg. (Artificial Intelligence & Machine Learning) (CSE (AI & ML))	180	54
Computer Science & Engg. (Artificial Intelligence & Data Science) (CSE (AI&DS))	120	36
Computer Science & Engg. (Data Science) (CSE (DS))	60	18

Registration fee is Rs.1200/- non-refundable, in case of DD in favor of KHIT, Guntur or cash. College type - Non-Minority, Co-Ed. Admission forms can be obtained from college office /downloaded from our college website **www.khitguntur.ac.in.** Last date for submission of filled-in applications - **05-09-2023.** Admissions will be made as per the guidelines of APSCHE.

Note: Ragging is strictly prohibited.
CHAIRMAN

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

బీపీ మండల్ సిఫార్సులను అమలు చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : బీసీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి బీపీ మండల్ అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని జాతీయ సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం బీపీ మండల్ జయంతి కార్యక్రమాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీపీ మండల్ చేసిన సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి చట్టసభలో అవకాశాలు కల్పించడం లేదన్నారు. బీసీలంతా సంఘటితమై పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజవర్గ అధ్యక్షులు మాదాసు పృథ్వి సాయి, జాతీయ బీసీ సంఘం ఉమ్మడి ఉపాధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య, పట్టణ అధ్యక్షులు రాచపూడి వెంకట్, ప్రధాన సలహాదారులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, ఏపీ గిరిజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్, కోశాధికారి బి.రాంబాబు నాయక్, తేజ, బీసీ యువ నాయకులు చొప్పవీరు, పట్టణ ప్రచార కార్యదర్శి దేవన బోయిన నాగరాజు, బాలు, షేక్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన డీఎల్డీఓ

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని మృత్యుంజపురం గ్రామ సచివాలయమును నరసరావుపేట డీఎల్డీఓ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బందితో సమీక్ష ఏర్పాటు చేసి ప్రజలకు అందుతున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు అందజేసారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సచివాలయంలో అందించవలసిన సేవలను సకాలంలో అందించాలని తెలిపారు. అలాగే సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్రపై ప్రచారం

విశాలాంధ్ర-వినుకొండ: 'రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "బస్సు జాతా యాత్ర" పర్యటన నేపథ్యంలో ఈనెల 27వ తేది ఆదివారం సాయంత్రం 5 గంటలకు బస్సు యాత్ర వినుకొండ వస్తున్న నేపథ్యంలో వారికి స్వాగతం పలకాలని నియోజకవర్గంలో విస్తృత మైక్ ప్రచారం చేశారు. సీపీఐ వినుకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శివయ్య స్తూపం సెంటర్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మార్కెట్‌లో అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఎన్ఎస్పీ కాలనీలోని కూరగాయల మార్కెట్ నందు కూరగాయల హెూల్‌సేల్ వ్యాపారి బద్దెపూడి బ్రహ్మం శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని వారి తల్లిదండ్రులైన బద్దెపూడి నరసయ్య పెద వెంకమ్మల జ్ఞాపకార్థం శుక్రవారం మార్కెట్‌లోని వ్యాపారస్తులకు, వినియోగదారులకు, రైతులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు చేపట్టదలిచానని తెలియజేశారు.

ప్రమాదాలు జరగకముందే స్పందించండి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రమాదాలు జరగకముందే అధికారులు, పాలక పక్షం స్పందించాలని సీనియర్ సీపీఐ నాయకుడు నాయుడు శివకుమార్ అన్నారు. పట్టణంలోని ప్రధాన మార్కెట్ వద్ద పార్కు మూల మీద కల్వర్టు శిథిలావస్థకు చేరుకున్నాయి. రాత్రి సమయాల్లో పాదాచారులు, వాహనదా రులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయంపై నాయుడు శివకుమార్ శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేశారు.

తెలుగుభాష దినోత్సవం నిర్వహణ

విశాలాంధ్ర-నాదెండ్ల : మండల కేంద్రమైన నాదెండ్లలోని సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌లో శుక్రవారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ(గార్డ్స్) ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవం కార్యక్రమం జరిగింది. సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు అధ్యక్షత వహించగా తెలుగు భాష రాష్ట్ర విశిష్ట పురస్కార గ్రహీత దార్ల బుజ్జిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మధురమైన తెలుగు భాషను పరిరక్షించుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతిరోజు పాఠశాల లేదా హాస్టల్ గ్రంథాలయంలో గంట పాటు తెలుగులో ఉన్న కథల పుస్తకాలు చదవాలన్నారు. ఇందులో భాగంగా 50 మంది విద్యార్థులకు కథలు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సలహాదారులు, మాజీ ఏజీపీ దాసరి చిట్టిబాబు, సభ్యులు షేక్ బాజీ, హాస్టల్ వెల్ఫేర్ అధికారి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో ఈ నెల 27వ తేదీన వివేకానంద విద్యా సంస్థల ఆధ్వర్యంలో అధునాతన ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహిస్తున్నట్లు వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ దుర్గా ప్రసాదు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సీపీఐ బస్సు యాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : రాష్ట్రాన్ని రక్షించుకుందాం... దేశాన్ని కాపాడుకుందాం... అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు బస్సుయాత్ర చేపట్టడం జరిగిందని, దేశ సంపద మొత్తాన్ని ఆదాని, అంబానీలకు దోచిపెట్టే విధానాన్ని ప్రజలందరు గమనించాలని కోరారు. పెదకూరపాడులో శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, రాష్ట్రంలో ఒకే ఒక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్‌ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు విడుదల చేస్తామని నరేంద్ర మోదీ యువకులకు హామీ ఇచ్చి మోసం చేశారని, ప్రతి ఏటా డీఎస్సీ విడదల చేసి ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్ర మధ్యాహ్నం 2 గంటలకు పల్నాడు జిల్లాకు చేరుకుంటున్నదని సాతులూరు గ్రామం వద్ద ఘనంగా బస్సు యాత్రకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలకాలని కోరారు. అదేవిధంగా నరసరావుపేటలో జరిగే రోడ్డు షో, సాయంత్రం 5 గంటలకు వినుకొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు టి.ప్రసాదు, శేఖర్, నాగేశ్వరరావు, అనిల్, సుధాకర్, రతన్ రాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఈపూరు : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక, సామ్యవాద, లౌకిక న్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రాన్ని రక్షించండి... దేశాన్ని కాపాడండి... అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ మండల సీనియర్ నాయకులు ఊట్ల రామారావు. సూరే అప్పారావు, సత్యానందం శుక్రవారం మండల కేంద్రమైన ఈపూరు, ముప్పాళ్ళ పలు గ్రామాల్లో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేపట్టారు. అలాగే గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతోందని అన్నారు. దేశమంటే అంబానీ ఆదానిలా సొత్తుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు మూడు రెట్లు పెంచారని మండిపడ్డారు. ధరలు పెరుగుదలతో కార్పొరేట్లు వేల కోట్ల లాభాలను పోగు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం తప్ప ఎలాంటి అభివృద్ధి లేదని అన్నారు. బీజేపీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమౌతున్నారన్నారు. ఈ నెల 27న సాయంత్రం వినుకొండలో జరిగే బహిరంగ సభకు మండలం నుంచి కార్మిక వర్గం, రైతులు, ప్రజలు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పెద్దఎత్తున వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తప్పెట్ల శంకర్ పరమేశు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచేందుకు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లాలో ప్రవేశించనున్న బస్సు యాత్రకు సాతులూరు గ్రామ వద్ద ఘన స్వాగతం పలికేందుకు సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రెడ్ టీ షర్టు ధరించిన యువత బస్సు యాత్రకు స్వాగతం పలికి, ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహిస్తారని రాంబాబు తెలిపారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన టీ షర్టులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సుభాని, ఉప్పలపాటి రంగయ్య, వైద్యుల వెంకట్ పాల్గొన్నారు.

చిలకలూరిపేట : రాష్ట్రాన్ని రక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం అంటూ ఈ నెల 27వ తేదీన చిలకలూరిపేట నియోజకవర్గంలోని సాతులూరు వద్ద బస్సు యాత్ర పల్నాడు జిల్లాలోకి ప్రవేశిస్తుందని, పెద్దఎత్తున సీపీఐ నాయకులు, వివిధ వర్గాల ప్రజలు ఘన స్వాగతం పలకాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలూరు రామారావు చెప్పారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే బస్సు యాత్ర విజయవంతం చేయాలని నియోజకవర్గంలో పలు గ్రామాల్లో, పట్టణంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకొని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని, అమరావతినే రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలని, ఏపీకి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



కారంపూడి: సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 17 నుండి విశాఖ పట్నంలో ప్రారంభ సభతో మొదలుపెట్టి సెప్టెంబర్ 8 తిరుపతి వరకు నిర్వహిస్తున్న సిపిఐ ప్రచారజాత, బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి షేక్ సైదా కోరారు. శుక్రవారం మండల కార్యదర్శి సైదా ఇంటి వద్ద పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రమంతా నిర్వహిస్తున్న బస్సుయాత్రలో భాగంగా ఈ నెల 27వ తేదిన నర్సరావుపేటలోకి బస్సుయాత్ర ప్రవేశిస్తుందన్నారు. వేలాదిగా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు ప్రవేటీకరణ వ్యతిరేకరణ, పోలవరం సవరించిన అంచనాల ప్రకారం కేంద్రం నిధులు సమకూర్చాలి. అమరావతినే రాజాధానిగా ఉంచి రైతులకు పరిహారం చెల్లించాలి., ఏపీకి ప్రత్యేక హోదా వంటి డిమాండ్ల సాధనకు బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 8న తిరిపతిలో జరిగే భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు.



వినుకొండ: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సాగుతున్న బస్సు యాత్ర ను జయప్రదం చేయాలని అందులో భాగంగా ఈనెల 27వ తేదీన వినుకొండ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కో కన్వీనర్ బూదా ల సాగర్ బాబు, ఏఐఎస్ఎఫ్ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి పులిపాటి శశి కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు కుంచల అఖి ల్, యర్ల వెంకట్, అనిల్, రాజా, సాయి తదితరులు పాల్గొన్నారు.

పాలకుల విధానాలను ఖండించాలి

బైరాపట్నం రామకృష్ణ

విశాలాంధ్ర-అమరావతి : విభజన హామీలు విస్మరించి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను సభ్యసమాజం ముక్తకంఠంతో ఖండించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భైరాపట్నం రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన అమరావతిలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సభకు సీపీఐ నాయకులు బి.వేదాంతం అధ్యక్షత వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల బలిదానంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరావతి రాజధానిగా కొనసాగిస్తూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీలతో పాటు రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న పోస్టులను భర్తీ చేస్తూ నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యువజన విద్యార్థుల కోసం రాష్ట్రంలో నూతన పరిశ్రమలను రూపకల్పన చేయాలన్నారు. రోజురోజుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మీద జరిగే దాడులను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్లమెంటులో వామపక్షాల ఆధ్వర్యంలో సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 200 రోజులు పనిదినాలుగా ప్రకటిస్తూ రోజు వేతనం రూ.600లుగా జీవో ప్రవేశపెట్టి వలస కూలీల విధానాన్ని అరికట్టాలని కోరారు.

మండల కార్యదర్శిగా చెన్నకేశవరావు ఎన్నిక

అనంతరం అమరావతి మండల సీపీఐ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ మండల కార్యదర్శిగా కారంపూడి చెన్నకేశవరావు, సహాయ కార్యదర్శిగా సింగోతి లక్ష్మణ్‌తో పాటు 17 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు కె.చెన్నకేశవరావు, రాజు, మంత్రాలు, సాంసాన్, అంజి, పానయ్య, నూతలపాటి శరత్ బాబు తదితరులు ప్రసంగించారు.

రుజువు చేస్తే.. ఆస్తి మొత్తం రాసిస్తా: ఎమ్మెల్యే బొల్లా..

విశాలాంధ్ర-వినుకొండ: మండలంలోని జాలలపాలెం వద్ద తాను 175 ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నానని ప్రతిపక్ష నేత జీవి ఆంజనేయులు కొందరి చేత కోర్టులో కేసులు వేయిస్తున్నాడని ఇది పూర్తిగా అవాస్తవమని ప్రభుత్వ భూములు ఒక సెంటున్నా ఆక్రమించినట్లు రుజువు చేస్తే తన ఆస్తి మొత్తం రాసిస్తానని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సవాల్ విసిరారు. శుక్రవారం వైసీపీ కార్యాలయంలో మాట్లాడారు. శ్రీ వత్స ఫుడ్స్ పార్క్ పేరుతో ప్రభుత్వ భూమి 175 ఎకరాలు బ్యాంకులో తాకట్టు పెట్టి 50 కోట్ల రుణం తీసుకున్నట్లు తనపై ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. తాను ఆ భూమి ఆక్రమించలేదు. తనకు తన కుటుంబ సభ్యులకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ఎటువంటి ఖాతా లేదని బ్యాంకు వారే లెటర్ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అక్కడ 175 ఎకరాల భూమి ఎవరిదో కూడా నాకు తెలియదని అధికారులు. ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షం వారు. ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించుకోవచ్చని అన్నారు. తాను కష్టాన్ని నమ్ముకుని పైకి వచ్చిన వాడినని. తనకు ఎటువంటి క్రిమినల్ చరిత్ర లేదన్నారు. ఇక పదేళ్లు ఎమ్మెల్యేగా కొనసాగిన జీవి ఆంజనేయులు నియోజకవర్గంలో పలు భూకబ్జాలకు పాల్పడి బినామీల పేరుతో వేల ఎకరాలు భూములు హస్త గతం చేసుకున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. గుండ్లకమ్మ నది వద్ద ప్రభుత్వ భూమికి దొంగ సర్వే నెంబర్లు వేసి జీవి ఆ భూములు అమ్ముకున్నాడని అలాగే. ఖమ్మంపాడు వద్ద జీవి అనుచరుడు. ఎన్ ఎస్ రావు. 27 ఎకరాలు భూమి కొనుగోలు చేసి పక్కనే ఉన్న మరో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న సంగతి అందరికీ తెలుసు అన్నారు. తాను వినుకొండలో స్వచ్ఛమైన పాలన అందిస్తున్నానని ప్రజలు అంతా గమనిస్తున్నారని. పట్టణంలో పలు అభివృద్ధి పనులతో పాటు నియోజకవర్గంలో పలు బ్రిడ్జిల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసి సభ్యులు స్వెనొమ్ పాల్గొన్నారు.

నూతన పింఛన్ దరఖాస్తుల పునఃపరిశీలన

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో నూతనంగా 151 మంది లబ్ధిదారుల పింఛన్ కోసం దరకాస్తు చేసుకోగా, ఆ దరఖాస్తులను పునఃపరిశీలన చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య శుక్రవారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతేడాది డిసెంబర్ నెల నుంచి సామాజిక ఫించన్ల కోసం 151 మంది ధరఖాస్తులు చేసుకోగా వారిలో అర్హులైన వారికి ఫించన్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం వారి ధరఖాస్తులను పునఃపరిశీలన చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకొన్న వారిలో ఎవరైనా చనిపోవడం, చిరునామా మార్చుకోవడం వంటి సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ధరఖాస్తుదారులలో అర్హులైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 1న ప్రభుత్వం ఫించన్లు అందజేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

ఉన్నతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 100 పనిదినాలు పూర్తి చేసుకొన్న కుటుంబాలకు సాంకేతిక శిక్షణనిచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఉన్నతి పథకాన్ని నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని జేఆర్పీ శ్రీలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ డీడీయూ-జీకేవై శిక్షణా కార్యక్రమం ద్వారా అర్హులైన ఉన్నతి అభ్యర్థులకు ప్రొడక్ట్ డిజైన్, క్యాడ్ టెక్నీషియన్, సేల్స్ సూపర్‌వైజర్స్, హోటల్ మేనేజ్‌మెంట్, ఇన్వెంటరీ క్లర్క్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్, ఎలక్ట్రికల్ ఆపరేటర్స్, డెస్క్టాప్ పబ్లిషింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్‌లో శిక్షణనివ్వడం జరుగుతుందన్నారు. శిక్షణకు హాజరైన అభ్యర్థులకు రోజుకు రూ.272 చొప్పున స్టైఫండ్‌ను వారి బ్యాంక్ ఖాతాకు జమచేయడం జరుగుతుందని, శిక్షణకాలంలో ఉచిత బోజనం, వసతి సౌకర్యాలు కల్పించబడతాయన్నారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు 18-35 ఏళ్ళలోపు వయసు కలిగి ఉండాలని, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్హతలు కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు 7288059665, 8886524997 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రావణమాసంలో రెండవ శుక్రవారం రోజున వచ్చే వరలక్ష్మి వ్రతం పండుగను మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రాలను ధరించి ఇళ్ళల్లో స్వామివార్లను, అమ్మవార్లను ప్రత్యేకంగా, అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చిన భక్తులకు వరలక్ష్మి వ్రతం చేయడం వలన కలుగు ప్రయోజనాలను గురించి ఆలయపూజార్లు వివరించారు. మండలంలోని రొంపిచర్లలో గల శ్రీ వాసవికన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవి అమ్మవారిని, శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో శ్రీ చౌడేశ్వరీ అమ్మవారిని, విప్పర్ల గ్రామంలో గల శ్రీ వల్లభేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని, పలు గ్రామాల్లో గల ఆలయాలను అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గల ఆలయాలను భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో సందర్శించి పూజలు నిర్వహించారు. రాత్రి వేళల్లో ఆలయాల ఆవరణలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయాల వద్దకు వచ్చినవారికి ఆలయ కమిటీ సభ్యులు తీర్ధప్రసాదములు పంపిణీ చేశారు.

ఫిట్నెస్ లేని ట్రాక్టర్ వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ వాహన తనిఖీ అధికారులు, ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా తిరుగుతున్న ట్రాక్టర్ వాహనాలపై శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, 16 ట్రాక్టర్ వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం తెలిపారు. యజమానులు తమ వాహనాలకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని పత్రాలు కలిగి ఉండాలని, తప్పనిసరిగా ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు.

పత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుం

విశాలాంధ్ర-దుర్గి : సరైన అనుమతి పత్రాలను చూపించని 11 వాహన యజమానులకు రూ.1485లు అపరాధ రుసుము విధించినట్లు ఎస్సై ఎం.శివ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ వద్ద శుక్రవారం వాహన తనిఖీ ఏర్పాటు చేసి దుర్గి నుంచి కారంపూడి వైపు వెళ్ళే, మాచర్ల నుంచి దుర్గి వైపు వచ్చే వాహనాలు ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సరైన పత్రాలు చూపించని, పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్ళుచున్న వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ఆయన వెంట కానిస్టేబుల్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ వెరిఫికేషన్‌పై సమీక్ష

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిలుపుమేరకు శుక్రవారం పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురజాల నియోజవర్గంలోని మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు ఓటర్ వెరిఫికేషన్‌పై సమీక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఫిరోజ్, అన్ని మండలాలు, టౌన్లకు సంబంధించిన మండల పార్టీ కన్వీనర్లు, టౌన్ పార్టీ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

సాగర్ ప్రాజెక్టు సందర్శించిన రజత్ కుమార్

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఓ అండ్ ఎం నిర్వహణ పర్యవేక్షణ విభాగాన్ని నూతనంగా ఏర్పాటు చేసి గత మూడు సంవత్సరాలుగా 150 నిర్వహణ పర్యవేక్షణ పనులకు గాను రూ.90 కోట్ల వ్యయంతో పూర్తి చేస్తున్నామని తెలంగాణా ప్రభుత్వ ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ అన్నారు. సాగర్ సందర్శనలో భాగంగా శుక్రవారం ప్రాజెక్టులో రూ.20 కోట్ల వ్యయంతో చేపడుతున్న స్పిల్వే మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుడికాలువకు సంబంధించిన 8 రెగ్యులేటర్ గేట్లు, ఎడమకాలువకు సంబంధించిన 3 గేట్లు, ప్రధాన డ్యాంకు సంబంధించి 2 సూటే గేట్లు, డ్రైనేజీ హోల్స్, ఫోరస్ హోల్స్‌తో పాటు మరికొన్ని అభివృద్ధి పనులను పరిశీలించామన్నారు. ఆయన వెంట నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఎస్ఈ నాగేశ్వరరావు, ఈఈ మల్లిఖార్జునరావు, డీఈ పరమేష్ ఉన్నారు.

దేవస్థాన పునర్నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణంలో భాగంగా గుంటూరుకు చెందిన ట్రిబుల్ ఎక్స్ బట్టల సోపులు కంపెనీ అధినేత అయినటువంటి ప్రముఖ వ్యాపారవేత్త మాణిక్యవేల్, కుటుంబ సభ్యులు అందరూ కలసి వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం కమిటీ వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి స్వామి వారి వైభవాన్ని తెలుసుకొని కమిటీ సభ్యులకు ఐదు లక్షల 116 రూపాయలను విరాళంగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెండ్యాల. పుల్లారావు, అధ్యక్షులు పులిపాటి. రామారావు, సెక్రటరీ జాజుల మాల్యాద్రి ట్రెజరర్ రెడ్డి. నగేష్ బాబు, వైస్ చైర్మన్ గంధం. బాలి రెడ్డి, చందోలు. మల్లికార్జునరావు, జాగర్లమూడి. సుబ్బారావు, దండు చెన్నయ్య, మొలక. రాంతలసి రెడ్డి, కన్నెగండ్ల. అనంత తదితరులు ఉన్నారు.

బీజేపీని గద్దె దించడమే లక్ష్యం: రాఘవులు

విశాలాంధ్ర-గుంటూరు : రాబోయే ఎన్నికల్లో బీజేపీని గద్దెదించడమే లక్ష్యంగా 26 పార్టీలు కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. బీజేపీ మళ్లీ గెలిస్తే దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, సామాజిక న్యాయం పూర్తిగా మంటగలసిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై జరిగిన సభలో రాఘవులు ప్రసంగించారు. సభకు సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షత వహించారు. రాఘవులు మాట్లాడుతూ బీజేపీ ఇప్పటికే రాజ్యాంగం మార్పుకు విస్తృతంగా ప్రయత్నిస్తుందని తెలిపారు. రాజ్యాంగంలో ఉన్న మౌలిక అంశాలను కాలరాసి మనుధర్మ శాస్త్రం ఆధారంగా మార్పులు చేయబోతున్నారని అన్నారు. చంద్రయాన్-3 విజయవంతం కాగానే నిమిషాల్లో స్పందించిన ప్రధాని మోదీ మణిపూర్ అల్లర్లపై మాత్రం స్పందించడం లేదని, లోక్‌సభలో అవిశ్వాసం ప్రవేశపెట్టినా జోకులతో కాలయాపన చేశారన్నారు. సభలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజి, ఎన్.భావన్నారాయణ, ఈమని అప్పారావు, కె.నళినికాంత్, ఎం.రవి, ఎస్ఎస్ చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

TIRUMALA ENGINEERING COLLEGE
(AUTONOMOUS)
(Approved by A.I.C.T.E., New Delhi & Affiliated to JNTU, Kakinada)
ISO 9001:2015 Certified Institution, Accredited by NAAC & NBA
JONNALAGADDA (v), NARASARAOPET-522601, Palnadu (Dt.), A.P.
Phone No: 9248752999, 8985298550, 9133300228

NOTIFICATION FOR ADMISSION INTO B.TECH 1st YEAR CATEGORY – B SEATS

Applications are invited from eligible candidates for admission into the following I-Year B.Tech course under Category-B seats for the academic year 2023-24

BRANCH	ECE	CSE	IT	EEE	CSE (AI & ML)	CIVIL	MECH
INTAKE	180	240	120	60	120	60	30
Category-B (Non-NRI) & Unfilled NRI Quota Seats	54	72	36	18	36	18	09

Interested eligible candidates can submit their application through online by login into the web-portal https://cets.apsche.ap.gov.in or obtained from the office of the college during working hours. The last date for submission of application along with the required documents in person is 06-09-2023. Merit selected candidates list will be displayed on 12-09-2023. The eligibility and admission will be as per Government rules.

Dr. Y.V. Narayana, Principal Sri R. Satya Narayana, Secretary & Correspondent

SAI TIRUMALA NVR ENGINEERING COLLEGE
STEN
(Approved by AICTE New Delhi & Affiliated to JNTU Kakinada)
Accredited by NAAC, ISO:9001:2015 Certified Institution Opp: Satulur village, Nadendla Mandal, Narasaraopet, Guntur-522549
Ph No: 9490759656/58, Email:principalstirumala@gmail.com

NOTIFICATION FOR ADMISSION INTO B.TECH 1st YEAR CATEGORY – B SEATS

Applications are invited from eligible candidates for admission into the following Ist B.Tech course under Category-B seats for the academic year 2023-24

BRANCH	AI	CSE (AI)	CSE(DS)	CSE	ECE	EEE
INTAKE	60	60	60	120	90	30
Category-B (Non-NRI) & Unfilled NRI Quota Seats	18	18	18	36	27	09

Interested eligible candidates can submit their application through online by login into the web-portal https://cets.apsche.ap.gov.in or obtained from the office of the college during working hours. The last date for submission of application along with the required documents in person is 06-09-2023. Merit selected candidates list will be displayed on 12-09-2023. The eligibility and admission will be as per Government rules.

Principal Secretary & Correspondent

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన M/s.Hinduja Housing Finance Ltd., Guntur వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు పల్నాడుజిల్లా, కొనకంచివారి పాలెం గ్రామ కాపురస్తులు సోమేపల్లి శ్రీనివాసరావుగారి భార్య భారతిగారు ది.20-06-2019న దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయ ద.నెం.8493/2019 యస్.ఆర్.ఓ. నరసరావుపేట ద్వారా బాదుగుళ్ళ శ్రీనివాసరావు గార్లవద్ద నుండి విక్రయం పొందియున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెంబర్లు 609/2012 మరియు 17258/2008 యస్.ఆర్.ఓ. నరసరావుపేట గల దస్తావేజులు పోయినవని, దొరకలేదని, దొరికినవారు తెచ్చిఇవ్వగలరు. అట్టి ఆస్తిపై ఋణంకొరకు నా క్లయింటును సంప్రదించియున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై గానీ, పోయిన దస్తావేజులపై గానీ, మంజూరుచేయు ఋణముపైగానీ ఎవరి కైననూ ఏవిధ మైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 10 రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు,వగైరాలు నాక్లయింటుహక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:పల్నాడు డి॥, నరసరావుపేట సబ్.డి॥, మున్సిపాలిటీ లిమిట్స్ వెలుపలగా సత్తెనపల్లి రోడ్డుకు తూర్పు వైపున (అస్పృలెం), నరసరావుపేట రెవిన్యూగ్రామ డి.నెం.30/ఎ, డి.నెం.30/బి1 ప్రస్తుత సర్వే ప్రకారం 30/సి లోని ప్లాటు నెం.112 చ.గ.80-17లు ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: ప్లాటు నెం.113 స్థలం హద్దు, దక్షిణం:ప్లాటు నెం.127 స్థలం హద్దు,పడమర:ప్లాటు నెం.111 స్థలంహద్దు,ఉత్తరం:రోడ్డుహద్దు.

Kotamraju Hari Sankara Prasad
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell :9490343123

వైసీపీ జిల్లా కార్యదర్శిగా మందపాటి

విశాలాంధ్ర - కర్లపాలెం : వైసీపీ జిల్లా కార్యదర్శిగా మందపాటి పరమానంద కుమార్‌ను నియమిస్తూ పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్వర్వులు జారీ చేసింది. దీంతో నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు మందపాటి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యదర్శిగా ఎన్నికైన పరమానంద కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని తనను ఎంపిక చేసిన శాసనసభ్యులు కోన రఘుపతికి, జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణకి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుతున్నామన్నారు.

చివరి భూములకూ సాగునీరందించాలి

విశాలాంధ్ర - వేమూరు : కాల్వ చివర భూములకు సాగు నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి చివరి భూములకు నీరు అందించాలని జిల్లా తెలుగు రైతు నాయకులు గోపాళ్ళం సుబ్బారావు కోరారు. శుక్రవారం చావలిలో విలేకరులతో మాట్లాడుతూ కొల్లిపర ఫీడర్ కింద అద్దేపల్లి, కోడిపర్రు, చానళ్లకు శివుడు భూములకు సాగునీరు రావడం లేదన్నారు. కాలువలో పూర్తిగా తూటి కాడ,కాలువ గండ్లు పడడం వల్ల చివరి భూములకు నీరందటం లేదని కోడిపరచానల్‌కు భారీగండి పడిందన్నారు.అధికారులు తక్షణమే స్పందించి చివరి భూములకు సాగునీరు సక్రమంగా అదే విధంగా చర్యలు తీసుకోవాలని సుబ్బారావు కోరారు.

బస్సు యాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్రాన్ని రక్షించుకుందాం....దేశాన్ని కాపాడుకుందాం... నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు కెఎల్‌డి.ప్రసాద్ సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో బస్సు యాత్ర వాల్‌పోస్టర్స్‌ను సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. కెఎల్‌డి.ప్రసాద్ మాట్లాడుతూ సీపీఐ బస్సు యాత్ర ఈనెల 28న అద్దంకి నియోజక వర్గంలో పర్యటిస్తున్నందున బస్సు యాత్రకు నియోజకవర్గంలోని సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై యాత్రను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రశేఖర్, సీపీఐ నాయకులు చిలకా ఏసు, అరిగెల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే పేదరిక నిర్మూలన

విశాలాంధ్ర - చీరాల : రాజ్యాధికారంలో భాగస్వాములు కాకుండా పేదరిక నిర్మూలన జరగదని, చేనేత జాతికి గుర్తింపు రావాలంటే మరో ఆత్మ గౌరవ పోరాటం తప్పదని, 19చేనేత కులాలు ఒక్కటై రాజ్యాధికారం వైపు అడుగు వేయాలని శుక్రవారం జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శీలం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చేనేత ఐక్య వేదిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విగ్రహాలు పెట్టడం వల్ల నేతన్నల కడుపు నిండదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత నిల్వలను కొనుగోలు చేసి నేతన్నలకు పని కల్పించాలన్నారు. 11 రకాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, సబ్సిడీలు రాయితీలతో పాటు పాత పథకాలన్నీ అమలు చేయాలన్నారు. జీఎస్టీని రద్దు చేసి నూలు రంగులు రసాయనాలు పట్టు జరి సిల్క్ రేట్లు తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న నేస్తాన్ని అర్హులందరికీ అందించాలన్నారు. రంగుల పడుగుల పనులు చేసే అనేకమంది ఇతర బీసీ కులాలకు కూడా చేనేత గుర్తింపు కార్డులు ఇచ్చి నేతన్న నేస్తం వర్తింప చేయాలని,ఇల్లు లేని ప్రతి చేనేత కార్మికునికి మూడు సెంట్లు ఇళ్లతో హౌస్ కం వర్క్ షెడ్డు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చి, ముద్ర రుణాలను రెండు లక్షలకు పెంచి సులువుగా అందేలాగా బ్యాంకర్లకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అనంతరం చేనేత ఐక్య వేదిక ఇపురుపాలెం గ్రామ ఉపకార్యదర్శిగా వంగర శివను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా శ్రావణ శుక్రవారం

విశాలాంధ్ర - వేటపాలెం : అనుమల్లి పేట శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు పురస్కరించుకొని ఈరోజు అమ్మవారిని అంగరంగ వైభోగంగా అలంకరింపజేశారు. చందమామపై కొలువైయున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారు చంద్రయాన్ మీదగా చంద్రుని భూమి పైకి తెచ్చిందా అన్నట్టు బెలూన్లతో వైభవంగా అలంకరింపజేశారు. సహస్రనామంతో అర్చక స్వాములవారు సామూహికంగా మహిళలచే కుంకుమ పూజ చేయించారు. ఈ సందర్భంగా మహిళలు శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తిపార్వస్యంతో కొలిచారు. ఎంతో విశిష్టత కలిగిన అనిమల్ పేట శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు యొక్క విశిష్టతను కొనియాడుతూ, ఇక్కడ తమ యింట శుభకార్యక్రమము చేసుకునే ముందు ఈ మందిరము వద్ద అమ్మను కొలిస్తే దిగ్విజయంగా పూర్తి అవుతుందనే ఒక నమ్మకము ఈ పరిసర ప్రాంత ప్రజలలో నెలకొని ఉన్నది.ఈ యొక్క మహాలక్ష్మమ్మ చెట్టు దాదాపుగా 200 సంవత్సరముల క్రితమే కొలువై ఉండి,మందిరముగా 150 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్నారు అప్పటి గ్రామ ప్రజలు.ఈ కార్యక్రమంలో మహిళలు అనేకమంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు, చింతపల్లి పాడు, యద్దన పూడి, గన్నవరం గ్రామాల్లో అమ్మవారి దేవాలయాల్లో వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి రెండవ శుక్రవారం కావడంతో అమ్మవారికి కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు.చింతపల్లి పాడులో శ్రీచెన్నకేశవ స్వామి దేవస్థానం నందు శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు విశేష అర్చనలు అర్చకులు శ్రీ నారాయణం శ్రీనివాస చార్యులు నిర్వహించారు .విశేష శ్రావణమాస లక్ష్మీ పూజ ప్రాసత్యాన్ని వివరించారు మహిళలు హత్తిశ్రద్ధలతో విష్ణు లక్ష్మీ హనుమాన్ చాలీసా పారాయణలో చేశారు.అనంతరం తీర్థప్రసాదాలను అన్నదాన కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : నియోజకవర్గ పరిధిలోని పలు కార్యక్రమాలలో శుక్రవారం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. అద్దంకి మండలం మైలవరం గ్రామానికి చెందిన భీమని లక్ష్మీనారాయణ భార్య కోటమ్మ స్వర్గస్తులుకాగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి కోటమ్మ మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.బల్లికురవ మండలం ముక్తేశ్వరం గ్రామంలో టి.చంద్రమౌళి అనారోగ్యంతో బాధపడుతు ఉండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అదే గ్రామానికి చెందిన చెన్నూరి సుబ్బారావు,అడపాల జగపతి ఇటీవల మరణించగా వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సుబ్బారావు,జగపతి చిత్ర పటాలకు పూలమాలు వేసి నివాళులర్పించరు.జె పంగులూరు మండలం రామకూరు గ్రామంలో కమ్మ వెంకటేశ్వర్లు దయమ్మ దంపతుల కుమారుని వివాహం గురువారం రాత్రి జరుగగా వారి నివాసానికి వెళ్లి నవ దంపతులు సుమంత్, నాగలక్ష్మి'లను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాప్రయోజనాల కోసం పనిచేయాలి

ఎంపీ విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర - వేమూరు : ప్రజా ప్రయోజనాలు, సంక్షేమమే లక్ష్యంగా వాలంటీర్లు, గృహసారథులు, జగనన్న సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, దక్షిణకోస్తా జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. చుండూరు మండల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లలతో శుక్రవారం వలివేరు గ్రామంలో జరిగిన సమీక్ష సమావేశంలో విజయ సాయిరెడ్డి పాల్గొన్నారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు నుండి సలహాలు, సూచనలను స్వీకరించారు. క్షేత్ర స్థాయిలో లేవనెత్తిన పలు అంశాలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. గృహసారథులకు ఇన్సూరెన్స్‌తో పాటుగా ఏ విధంగా న్యాయం చెయాలి అన్న పార్టీ దృష్టికి తీసుకెళ్తానాని ఆయన చెప్పారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది ప్రజా ప్రభుత్వమని, బడుగు బలహీన వర్గాలతో పాటు, అగ్రవర్ణాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. ఈ రాష్ట్రంలో 87 శాతం పైగా గృహాలు ప్రభుత్వం నుంచి ఏదో ఒక రూపంలో లబ్ది పొందుతున్నారని వెల్లడించారు. అభివృద్ధి పథకాల విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా అమలు చేస్తుందని చెప్పారు. ఈ ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందుందని చెప్పారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వైయస్సార్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రైవేట్ మెంబర్ బిల్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని చెప్పారు.. నియోజకవర్గ, మండల స్థాయిలోనే కాకుండా గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. వాలంటీర్లు, గృహ సారధులు కన్వీనర్లు ప్రజా ప్రయోజనాలు, సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని మూడు వ్యవస్థలు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మూడు వ్యవస్థల మధ్య సమన్వయ లోపం ఉంటే ప్రజలకు అనుకున్న రీతిలో సంక్షేమం అందడంలో సమస్యలు వచ్చే అవకాశా లున్నాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అన్ని విధాలుగాపై మూడు వ్యవస్థలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ఏదైనా సమస్య ఉంటే స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మెరుగు నాగార్జున స్థానిక జిల్లా అధ్యక్షుడు ఎంపీ మోపిదేవి వెంకటరమణ లేదా నా దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. మా స్థాయిలో మీ సమస్యలు పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మంత్రి మెరుగు నాగార్జున మాట్లాడుతూ ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా కృషి చేస్తున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దళిత, బడుగు బలహీన వర్గాలకు జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం జగన్ కృషి చేస్తున్నారని కొనియాడారు. బాపట్ల వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, ఎంపి మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎవరి మీద వివక్షత చూపకుండా అందరికీ, అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలను అందిస్తుందని చెప్పారు. సాంకేతిక కారణా లతో ఒకరిద్దరికి సంక్షేమ పథకాలు ఆగటమే కానీ ఏ ఒక్కరిని విస్మరించకుండా సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు అమలు చేసేందుకు సిద్ధమవుతున్నాయని ఆయన చెప్పారు.

- దిండుపాలెం గ్రామాభివృద్ధికి రూ.25 లక్షల నిధులు

చుండూరు మండలంలోని దిండుపాలెం గ్రామంలో డ్రైనేజీ పనుల నిమిత్తం ఎంపీ లాండ్స్ నిధుల నుంచి రూ.25 లక్షలు గ్రాంటును మంజూరు చేస్తున్నట్లు విజయ సాయిరెడ్డి ప్రకటించారు. ఆ గ్రామ సర్పంచ్ భగవద్గీత, స్థానిక మంత్రి మేరుగు నాగార్జున ఈ గ్రామానికి నిధులు మంజూరు చేయాలని సభాముఖంగా విజయసాయి రెడ్డి గారిని విజ్ఞప్తి చేశారు.

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ
- 28న అద్దంకిలో రోడ్‌షో

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అంటూ సీపీఐ చేపట్టిన ప్రచార జాతా బస్సు యాత్ర కార్యక్రమాన్ని జిల్లాలో జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పేర్కొన్నారు. బాపట్లలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం బస్సుయాత్ర గోడపత్రికలు పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సింగరకొండ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పాలకులు ప్రజా సేవకులవ్వాలని దేశంగా సుబిక్షంగా ఉండాలంటే కార్మిక కర్షక శ్రేయస్సు మూలధారం అన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి అటకెక్కందని వ్యవసాయ పారిశ్రామిక నీటిపారుదల రంగాలు పూర్తిగా నిర్వీర్యమైయ్యాయన్నారు. అప్రజాస్వామికంగా జీవోలు నిరంకుశంగా తీసుకువస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. అందినంత అప్పులు తెచ్చి సంక్షేమ పథకాల పేరుతో చేతులు దులుపుకుంటూ ప్రజలపై ధరల భారంతో కార్మిక కర్షక విధానాలను తుంగలో తొక్కారన్నారు. రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి సిపిఐ పార్టీ చేపట్టిన బస్సు యాత్ర జయప్రదం చేసేందుకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు జిల్లాలో జయప్రదం చేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 28వ తేదీన ఉదయం 10 గంటలకు అద్దంకిలో బస్సు యాత్ర చేరుకుంటుందని రోడ్ షోకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జెబీ శ్రీధర్, నియోజకవర్గ కార్యదర్శి దుండి కనకారెడ్డి, పట్టణ కార్యదర్శి బక్కా వెంకటరామకృష్ణారెడ్డి, మహిళా సమైఖ్యా జిల్లా నాయకురాలు జె.రత్నకుమారి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మామిడిబుత్తల అశోక్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు షేక్ జిలాని పాల్గొన్నారు.

పేరాయపాలెం హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-అద్దంకి : పేరాయపాలెం హత్య కేసులో ఒంగోలు 8వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి శుక్రవారం సంచలన తీర్పు ఇచ్చినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అద్దంకి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులోని నిందితులలో నలుగురికి జీవిత ఖైదు, ఆరుగురికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు. శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా ఎస్పీ వకుల్ జిందాల్ కేసు వివరాలను వెల్లడించారు. 2009 సంవత్సరం ఏప్రిల్ నెల 23న అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల సందర్భముగా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరాయపాలెం గ్రామంలో ఎన్నికలలో ఓటు వేసే విషయంలో జరిగిన గొడవలో గ్రామానికి చెందిన చెన్నుపాటి రమేష్ (30) అనే వ్యక్తిని ప్రత్యర్ధి పార్టీకి చెందిన పది మంది వ్యక్తులు మూకుమ్మడిగా రాడ్లు, రోకలి బండ్లతో దాడిచేసి కొట్టగా తలకు, ఇతర శరీర భాగాలకు బలమైన దెబ్బలు తగిలి రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మర్రిపూడి ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అద్దంకి పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాధారాలతో నిరూపించగా శుక్రవారం ఒంగోలు 8వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి అమ్మన రాజా మొత్తం 10మంది నింది తులలో జాగర్లమూడి సత్యన్నారాయణ, జాగర్లమూడి శ్రీనివాసరావు, జాగర్లమూడి నాగేశ్వరరావు, మన్నం రామాంజనేయులులకు జీవిత ఖైదు, 5వేలు జరిమానా, మిగిలిన ఆరుగురికి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, 1000రూపాయలు జరిమానా విధించారు. నిందితులపై మోపబడిన నేరంను తగిన సాక్షాధారాలతో కోర్టులో రుజువుచేసి జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్నామని ఎస్పీ తెలిపారు. నవ్యదశలో దర్యాప్తు జరిపిన అప్పటి దర్శి డిఎస్పీ షేక్ నజీర్ అహ్మద్, అప్పటి అద్దంకి సీఐ రాంబాబు,ప్రస్తుత పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని అభినందిస్తున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.

టీడీపీతోనే రాష్ట్రం సుభిక్షం

- వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - కర్లపాలెం : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నియోజకవర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నల్ల మోతువారి పాలెంలో నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ చీర పార్టీ మినీ మెనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నాని తోబుట్టువుగా భావించి ఆశీర్వదించాలని కోరారు. పార్టీ అధికారంలోకి రాగానే భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో అమలు చేయబోయే సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల భవితకు భరోసా ఏర్పడుతుందన్నారు. మహిళలకు మహిళ శక్తి, ఆడబిడ్డ నిధి, దీపం పథకాలు, నిరుద్యోగ యువతకు యువగళం నిధి , అన్నదాతలకు సాయం, పారిశ్రామిక అభివృద్ధితో ఉద్యోగ కల్పన, బీసీలకు రక్షణ చట్టం, పేదవారిని ధనవంతులుగా చేసేలా పూర్‌టూ రిచ్ సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు డబ్బులు సమయానికి వచ్చేవని సీజన్ రాగానే పంట కాలువలు పూడికతీత తీయించి సక్రమంగా నీరు అందజేసేవారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, గ్రామ సర్పంచ్ మాద సుబ్రమణ్యం, గ్రామ పార్టీ అధ్యక్షుడు మ్యానిపల్లె చిన్నా నాయకులు నక్కల వెంకటస్వామి, మాద శ్రీనివాసరావు, మద్దాల ముసలయ్య, సురేష్,పాలపర్తి శ్రీనివాసరావు, మధు బాబు,బండారు పూర్ణచంద్రరావు, సోమ శేషయ్య, మంతెన సత్యం రాజు, రాజా,మహిళా నాయకులు కాలి సునీత, బొద్దుకురి విజయ, కల్లెపల్లి ఝాన్సీ, ముదునూరి సావిత్రమ్మ, సుజాత, కట్ట సుజాత, శ్రీదేవి, గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌ను రేపల్లె డీఎస్పీ టీ.మురళికృష్ణ సందర్శించారు. సీఐ శివశంకర్, ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.తొలుత ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది నుంచి డీఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.స్టేషన్‌లోని సిబ్బంది పనితీరు, రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా నిజాంపట్నం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసినట్లు తెలిపారు.రేపల్లె డివిజన్ పరిధిలో క్రైమ్ రేట్ తక్కువగానే ఉందన్నారు.గ్రామాల్లో ఎవరైనా గంజాయి అమ్మడం,కొనడం,సేవించడం కానీ ఎక్కడైనా ప్రజలకు సమాచారం తెలిస్తే పోలీస్ వారికి తెలపాలన్నారు.ఎవరైనా గంజాయి అమ్మిన, కొన్న వారితో పాటు ఎక్కడ నుంచి గంజాయి వస్తుందనే దానిపై పక్కగా దర్యాప్తు చేసి అట్టివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గ్రామాల్లో పేకాట, కోడి పందాల, జూదాలు వంటి చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసు వారి నిఘా ఎప్పుడు ఉంటుందని అలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిలు చేరకుండా ప్రతి రోజూ గస్తీని నిర్వహించాలని ఎస్ఐని ఆదేశించారు.దొంగతనాలు, నేరాలు జరగకుండా ప్రజలు,వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ శివశంకర్, ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపు

విశాలాంధ్ర-అద్దంకి : జగన్‌రెడ్డికి ఓటమి భయంతోనే టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.శుక్రవారం మండలంలోని మైలవరం గ్రామంలో ఓకార్యక్రమానికి ఎమ్మెల్యే రవికుమార్ హాజరయ్యారు. స్థానిక నేతలు పలువురు తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపిలో ఓట్ల దొంగలున్నారని. ఆదొంగలు ఎప్పుడైనా మీఓట్లు కొట్టేయవచ్చని ప్రజలు ఎప్పటికప్పుడు వారి ఓటును సరిచూసు కోవాలన్నారు. ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి అక్రమాలకు పాల్పడు తున్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సున్నా డోర్ నెంబర్లతో 4,16,064 దొంగ ఓటర్లను జగన్‌రెడ్డి చేర్పించా డన్నారు. 2024లో జరగబోయే ఎన్నికల్లో ఈదొంగ ఓట్లు వేయించుకొని మరోసారి ప్రజల నెత్తిన కూర్చోవాలని కుట్రలు పన్నారన్నారు. ఓట్ల అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎన్నికల సంఘాన్ని ఎమ్మెల్యే రవికుమార్ డిమాండ్ చేశారు. అర్హుల ఓట్లు తొలగింపు,అనర్హుల ఓట్లు విషయంలో ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేసే ఏఅధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే రవికుమార్ స్పష్టం చేశారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

27న ముస్లిం ఐక్యవేదిక సమావేశం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ముస్లిం ఐక్యత సమావేశంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముస్లిం ఐక్యవేదిక రేపల్లె నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని నిజాంపట్నంలో ముస్లిం పెద్దలకు ఆహ్వాన కరపత్రాలను అందజేశారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు, మాజీ-ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు, మేధావులు, సంఘ సేవకులు, డాక్టర్లు, లాయర్లు, వివిధ అసోసియేషన్ పెద్దలు, వివిధ ముస్లిం ఆర్గనైజేషన్ పెద్దలు, కుల సంఘాల పెద్దలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంను ఈ నెల 27వ తేదీన గుంటూరులోని పొన్నూరు వెళ్లే రోడ్డులోని బి - కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కావున రేపల్లె నియోజకవర్గం పరిధిలోని ముస్లిం సోదరులు, ముస్లిం పెద్దలు, ముస్లిం యువకులు ఈ సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని ఈపురుపాలెం వద్ద అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 70 బస్తాల రేషన్ బియ్యంను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు.బియ్యంతో సహా వాహనాన్ని సీజ్ చేసి ఈపురుపాలెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. పక్కాగా అందిన సమాచారంతో పోలీసులు కాపుకాసి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. వాహన చోదకుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై జనార్ధన్ తెలిపారు. నియోజకవర్గంలో పలు సందర్భాల్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడుతూ ఉన్నప్పటికీ అక్రమార్కులపై చర్యలు తీసుకుని అక్రమదందాను అధికారులు అరికట్టడం అసాధ్యమా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

మహిళామణులకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టోలోని పథకాలను నియోజకవర్గంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించి, పథకాలను గురించి వివరించిన మహిళా మణులందరికీ శుక్రవారం చీరాల నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య కృతజ్ఞతలు తెలిపారు. చీరాల తెదేపా కార్యాలయంలో మాట్లాడుతూ కుటుంబ కార్యక్రమాలను కూడా వదలుకొని,మహా శక్తి కార్యక్రమం దిగ్విజయం చేసిన మహిళానాయకులు,వారికి బాసటగా నిలిచిన కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో తెదేపా ప్రజలలోకి వెడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు,మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా కార్యవర్గంలోకి చీరాల నేతలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నియోజకవర్గానికి చెందిన ఎనిమిది మంది వైకాపా నేతలకు బాపట్ల జిల్లా వైకాపా కార్యవర్గంలో స్థానం దక్కింది. వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామానికి చెందిన రొండా భరత్ రెడ్డికి ప్రధాన కార్యదర్శి పదవి లభించింది.శిఖా సురేష్,బండారు శివపార్వతులు కార్యదర్శులుగా, పులి హనుమంతరావు, గుంటూరు మాధవరావు, ఆవుల వెంకటేష్, దంతం హనుమంతరావు, కంకణాలు ఆనంద్ కుమార్‌లను కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. దీనితో వీరికి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

ఓటర్ల జాబితా వెరిఫికేషన్ వేగవంతం చేయండి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఓట్ల వెరిఫికేషన్ వేగవంతంగా చేయాలని తహసీల్దార్ రవిబాబు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం, వైదన గ్రామాల్లోని ఓట్ల వెరిఫికేషన్‌ను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నిష్పక్షపాతంగా ఓట్లు వెరిఫికేషన్ చేయాలని అధికారులకు సూచించారు.మండల పరిధిలో ఫారం 7 దరఖాస్తులు 900 ఉన్నాయని ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తును పూర్తిస్థాయిలో విచారించాలన్నారు.మరణించిన వారి ఓట్లు తొలగించడంతో పాటు ఒకేవ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉంటే వారిని గుర్తించి ఒకచోట ఓటు తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

మెరైన్ స్విమ్మర్స్‌ను అభినందించిన డీఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఈ నెల 22వ తేదీన సూర్యలంక విహార యాత్రకు వచ్చి సూర్యలంక బీచ్ స్థానాలకి దిగి అలలతాకిడికి కొట్టుకు పోతున్న ఇద్దరు యువకులను రక్షించిన మెరైన్ సిమ్మర్స్‌ను బాపట్ల డీఎస్పీ వెంకటేశులు అభినందించారు. బాపట్ల డిఎస్పీ కార్యాలయంలో మెరైన్ ఎస్.ఐ ఏ.శ్రీనివాసరావును, రూరల్ సిబ్బందిని స్విమ్మర్స్‌ను డీఎస్పీ నగదు ప్రోత్సాహక బహుమతులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పి.క్రిష్ణయ్య, రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి, టౌన్ ఎస్.ఐ రఫీ,ఎస్.ఐ సింగయ్య, ఎస్.ఐ సుధాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ పంటపై అవగాహన

విశాలాంధ్ర - వేటపాలెం : చల్లారెడ్డిపాలెం-1 రైతుభరోసా కేంద్రంలో వేరుశెనగ పంటపై శుక్రవారం రైతులకి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ రైతులకు విత్తన శుద్ధి చేసుకోవాలని, పంట సాగులో మెళుకువలు, సూచనలు తెలియజేసారు. రైతుల సందేహాలపై చర్చించారు. ఏ.పి.సి.ఎన్.ఎఫ్. నిర్వహించిన గ్రీన్ మాన్యుర్‌ని పరీక్షించి, వేరుశెనగ పంటలో లింగకర్షక బట్టలు ఏర్పాటు చేయటంతో పాటు వాటి ఉపయోగాలు గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఎఐటి సెంటర్ సీనియర్ సైంటిస్ట్ ఒబయ్యా, ఎఫ్.టి.సి.డి.డి.ఏ.విజయనిర్మల, ఏ.ఏ.బి. మండల చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, గ్రామ చైర్మన్ బి.కోటేశ్వరరావు, వి.ఏ.ఏలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.